


వివరాలు మెయిన్‌లో

పాడి రైతులకు బిల్లులు చెల్లించక పోవడం బాధాకరం


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 13 నవంబరు , 2025 | పేజీలు : 06


# పాలకీడు మండలం అభివృద్ధికి కృషి

## మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ (పాలకీడు) :** పాలకీడు మండలాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పాలకీడు మండలంలో పలు రోడ్డు పనులకు అలాగే సబ్‌స్టేషన్ నిర్మాణం పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. పాలకీడు మండలం, మూసి ఒడ్డు సింగారంలో రూ. 1.08 కోట్లతో మూసి ఒడ్డు సింగారం నుండి రోళ్లవారిగూడెం వరకు బిటి రోడ్డు, యల్లాపురంలో రూ. 3.02 కోట్లతో 33/11 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణానికి అలాగే బెట్టేతండాలో రూ. 3.50 కోట్లతో బెట్టెతండ నుండి శూన్యపహాడ్ వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గిరిజనులు ఎక్కువగా ఉండే పాలకీడు మండలంలో రూ.400 కోట్లతో 10వేల ఎకరాలకు నీరు అందించే జవహర్ జాన్‌పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్, బెట్టే తండ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో పూర్తయి గిరిజన రైతులకు సాగునీరు అందజేసి మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వ్యవసాయ, గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయం లేకుండా మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు నూతన సబ్‌స్టేషన్‌లు నిర్మించామని తెలిపారు. కష్టకాలంలో పాలకీడు మండలం నాకు అండగా ఉందని కృతజ్ఞతగా మీ ఉత్తమన్న ఈ ప్రాంత ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేస్తాడని ఇంకా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్‌పి కె నరసింహ, ఆర్‌డిఓ శ్రీనివాసులు, పిఆర్ ఈఈ వెంకటయ్య, టిజిఎస్‌పిడిసియల్ డిఈ వెంకటకిష్టయ్య, తహశీల్దార్ కమలాకర్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉచిత చేపల పంపిణీని విజయవంతం చేయాలి




## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని రిజర్వాయర్లకు, చెరువులకు మత్స్యశాఖ ద్వారా ఉచిత చేపల పంపిణీని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ విసి ఛాంబర్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచాయితీ, ఇరిగేషన్, అగ్రికల్చర్, మత్స్యశాఖ అధికారులు అలాగే సొసైటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. 80110 మీ.మీ.ల పొడవు ఉన్న చేప పిల్లలను పులిచింతల, యాతవాకిళ్ల రిజర్వాయర్లకు 37.99 లక్షల పెద్ద చేప పిల్లలు, 186 శాశ్వత చెరువులకు 2.02 కోట్ల పెద్ద చేప పిల్లలు, 3540 మీ.మీ.ల పొడవు ఉన్న 97.67 లక్షల చిన్న చేప పిల్లలను 431 సీజనల్ కుంటలకు మొత్తం 4.40 కోట్ల రూపాయలతో కట్ల (బొచ్చ), రోహు (మోష్), మృగాల (గడ్డిచెప) జాతులకు చెందిన 3.3816 కోట్ల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లాలో దాదాపుగా చెరువులు, రిజర్వాయర్లు నిండి ఉన్నాయని తెలిపారు. చేప పిల్లలు వేసేటప్పుడు చెరువులు మూడో వంతు నీరుతో నిండి ఉండాలని తక్కువగా ఉంటే చేప పిల్లలు విడుదల చేయరాదని సూచించారు. కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని సొసైటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తూ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రతి ఒక్కరు చొరవ తీసుకొని చేప పిల్లలు మంచిగా ఎదిగేలా సహకరించి మత్స్యకారుల జీవనాధారం మెరుగుపడేలా చూడాలన్నారు. మంచిగా చేపలను పెంచటం ద్వారా ప్రజలకు పోషకాహారం అందించాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి బి నాగులు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



# నిధులు లేక విధులకు డుమ్మా

**ప్రజాపక్షం/మోతె :** నిధులు లేక విధులకు డుమ్మా కొట్టిన బల్లు తండ గ్రామ కార్యదర్శి స్వంతం పనులకు ప్రాధాన్యత నిస్తున్నాడని బల్లుతండ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాలు వెలుగక తండా వాసులు కారుచీకట్లో మగ్గుతున్నారని చెప్పినా నిధులు లేవనే సాకుతో విధులకు డుమ్మా కొట్టి పై అధికారులకు సమాచారం ఇవ్వకుండా తనకు నచ్చిన పద్ధతిలో సమయం పాటించకుండా ఉదయం వచ్చి రిజిష్టర్‌లో సంతకం పెట్టి మరీ వెళ్ళిపోతున్నాడని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. వీధులలో చెత్తపేరుకుపోయినా పట్టించుకోవడం లేదని, గ్రామంలో చెత్త పెరగడంతో ట్రాక్టర్ తిరగడం లేదని, మురుగు కాల్వలలో మురుగు పేరుకొని ఉందని తెలిపారు. కార్యదర్శి గ్రామానికి ఎప్పుడు వస్తాడో ఎప్పుడు వెళ్తాడో ఎవరికి అర్థం కావడంలేదని చెబుతున్నారు.

**మా గ్రామంలో పరిశుభ్రత లోపించింది : బానోతు రవీందర్**



మా గ్రామంలో పరిశుభ్రత లోపించిందని, ఊరంతా చీకట్లో మగ్గుతుందన్నారు. ఊరులో ఉన్నట్లు లేదు అడవిలో ఉన్నామని పిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చీకటిపడితే భయమేస్తుంది వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేల పాములు, తేళ్ళు కరుస్తున్నాయని పసి పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామ కార్యదర్శికి చెప్పితే నిధులు లేవంటూ సమాధానం దాటవేస్తున్నాడని అన్నారు. పై అధికారులు స్పందించి గ్రామంలో వీధి దీపాలు వేయించాలని వేడుకుంటున్నారు.

**ఎంపిడిఒ వివరణ:**బల్లు తండ్ర గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యంపై ఎంపిడిఓ ఆంజనేయులు ను వివరణ కోరగా... బల్లు తండ గ్రామ కార్యదర్శి నాకు సమస్యలపై గాని, నిధులపై గాని ఎటువంటి సమాచారం ఇవ్వలేదని చెప్పారు.

## తప్పని తేమశాతం కష్టాలు...

# ధాన్యం ఆరబోతకు రహదారులే దిక్కు..



**ప్రజాపక్షం /హాలియా:** ఈ ఫోటో చూస్తే రహదారికి ఒకవైపు మరేదో కొత్త రంగు వేసినట్లు అనిపిస్తుంది కదూ... అలా అనుకుంటే మీరు తప్పులో కాలు వేసినట్లే.. ఎందుకంటే ఇది రోడ్డుకు వేసిన రంగు కాదండి... ధాన్యంలో తేమశాతం కోసం రైతులు జాతీయ రహదారిపై ఒకవైపు ఆరబోసిన ధాన్యం ఇది. ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యం ఐకెపి కేంద్రాలకు తరలించాలంటే తేమశాతం ఉంటేనే కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తీసుకుంటారు. కొనుగోలు కేంద్రాలలో సరైన స్థలం లేక రైతులు ఇలా ఆలీ నగర్ వద్ద ఉన్న ఫ్లై ఓవర్ పై ధాన్యాన్ని ఒకవైపు ఇలా ఆరబోసి నాలుగు లైన్లు ఏర్పాటు చేశారు. ఇలా చేస్తే ధాన్యంలో తేమశాతం త్వరగా వస్తుందని రైతులు ఆరాటం. కేవలం సన్నధాన్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తే మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ వస్తుందనే ఆశతో రైతులు ఇలా తేమ శాతం కోసం నానా అవస్థలు పడుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో అతిగా కురిసిన వర్షాలతో వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ కారణంగా పంట దిగుబడులు భారీగా తగ్గి రైతులు నష్టాల బారిన పడుతున్నారు. అందువలన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయిస్తే ప్రస్తుతం క్వింటాలకు ఇస్తున్న 500 రూపాయల బోనస్ రావడంతో పాటు గత ఏడాది రబీ సీజన్లో కూడా ఇస్తామన్న 500 రూపాయల బోనస్ ఈ ఖరీఫ్ తో పాటు ఇస్తారేమోన్న ఆశతో రైతులు ధాన్యం కొలుగోలు కేంద్రాలకే ధాన్యాన్ని తరలించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ మేర రాష్ట్ర ప్రభుత్వం రైతుల బాధలను ఆలకించి గత రబీ సీజన్, ప్రస్తుత ఖరీఫ్ సీజన్ బోనస్ లు ఇవ్వాలని కోరుతున్నారు.



## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మునుగోడు:** మండల పరిధిలోని జమస్థాన్ పల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధమై సర్వం కోల్పోయి రోడ్డునుపడ్డ చెక్క లింగరాజు లక్ష్మి దంపతుల కుటుంబానికి ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని బుధవారం అట్టి రూపాయలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు బాధిత కుటుంబానికి అందజేశారు. ఇంట్లో సామాగ్రి అగ్నికి ఆవుతయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డ బాధిత కుటుంబానికి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి ఆర్థిక సాయం అందజేయడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పంతంగి పద్మ స్వామి, ముంత యాదగిరి,సీనియర్ జర్నలిస్ట్ జాజుల స్వామి గౌడ్,నాయకులు అందుగుల భాస్కర్,జాజుల శంకర్, అందుగుల శ్రీను,పగిళ్ల సైదులు,ముంత హేమంత్, జినుకుంట్ల ముత్యాలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిన



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** మండలంలోని గారెకుంటపాలెం,కన్నెకల్ గ్రామాలలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించిన తాహసిల్దార్ సరోజ పావని,మండల వ్యవసాయ అధికారి శివరాం కుమార్,కన్నెకల్ ధాన్యం కొనుగోలు కేంద్రంపై కొన్ని తప్పుడు ఆరోపణలు రావడంతో అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి సదరు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను మందలించి,ఇకపై ఎలాంటి ఆరోపణలు వచ్చినా కూడా ఊరుకునేది లేదని వారిని హెచ్చరించారు. కార్యక్రమంలో నిడమనూరు ధాన్యం కొనుగోలు కేంద్ర మానిటరింగ్ అధికారి లక్ష్మి, కన్నెకల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి గోపాల్, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిలు చిరంజీవిని ఆశీర్వదించారు. పోచంపల్లి మండల్ బాలాజీ గార్డెన్స్‌లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా రాజకీయ ప్రముఖులు అభిమానులు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లింగ స్వామి పాల్గొన్నారు.



# జాతిని ఏకీకృతంలో పటేల్ పాత్ర మరువలేనిది



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జాతీయ సమైక్యత, దేశభక్తి ని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిది ఎంపీ,రాజ్యసభ సభ్యులు కేశ్రీ దేవ్ సిన్హా జ్వాల అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని ప్రజలలో జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందించేందుకుగాను కేంద్ర యువజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ మరియు ఎన్ఎస్ఎస్ సహకారంతో బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్. జి .కళాశాల మైదానంలోఏర్పాటు చేసిన సర్దార్ 150 యూనిట్ మార్చ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం, యువత ఆలోచనల ను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనిట్ మార్చ్ కు హాజరైన అధికారులు, విద్యార్థులు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రమాణం చేశారు.ఈ యూనిట్ మార్చ్ నాగార్జున డిగ్రీ కళాశాల నుండి బయలుదేరి గడియారం సెంటర్, ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్. ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,డిఎస్పి శివరాం రెడ్డి,జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి అక్బర్ అలీ పాల్గొన్నారు.

# సమసమాజాన్ని కాంక్షించే ‘కలల సందుక’

**ప్రజాపక్షం/చిట్యాలః** బలమైన అభివృద్ధి, చక్కని శిల్పంతో డాక్టర్ మండల స్వామి సమ సమాజాన్ని కాంక్షించే కవిత్వం రాశారని తెలంగాణ భాషా సాంస్కృతిక శాక సంచాలకులు ఏనుగు నర్సింహ్మారెడ్డి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మంగళవారం రాత్రి జరిగిన ఒక కార్యక్రమంలో నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన దివంగత కవి డాక్టర్ మండల స్వామి రచించిన ‘కలల సందుక’ పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ మండల స్వామి కవిగా, రచయితగా, కథకుడిగా, పరిశోధకుడిగ బహుముఖీనమైన కృషి చేశారని, మరికొంత కాలం ఆయన బతికి ఉంటే సాహిత్య లోకానికి బాగుండేదని అభిప్రాయపడ్డారు. చిన్నతనంలోనే గురువులు గర్వించే స్థాయిలో అతని రచనలుండేవని ఆయన గుర్తు చేశారు. ఆయనను యువ కవులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు డాక్టర్ నాళేశ్వరం, మోత్కూరి నరహరి, డాక్టర్ ఎన్ బాలాచారి, తండు కృష్ణ కౌండిన్య, వేముగంటి మురళీకృష్ణ, ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్, సాగర్ల సత్తయ్య, ఉప్పల పద్మ, కనకటి రామకృష్ణ, గడ్డం శ్రీను, బండారు శంకర్, కొండేటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# మూడు రోజుల్లో హద్దులు నిర్ణయిస్తాం



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో నెలకొని ఉన్న శ్రీతిరుమలనాథ స్వామి ఆలయ భూములను బుధవారం సర్వే నిర్వహించారు. గతంలో గ్రామ ప్రముఖులు భూముల అన్యాక్రాంతం గురించి పలు దఫాలుగా కలెక్టర్, ఆర్‌డిఓ, దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో నల్లగొండ జిల్లా డిప్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ సర్వే నిర్వహించారు. త్వరలోనే నివేదిక సమర్పించి మూడు రోజులలో హద్దురాళ్ళను ఏర్పాటు చేస్తామని, కబ్జాకు గురైన భూమి వివరాలను కూడా తెలియజేస్తామని గ్రామస్థులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రజనీకాంత్, దేవాదాయ శాఖ అధికారులు బి సుమతి, అంబటి నాగిరెడ్డి, గ్రామ ప్రముఖులు చేకూరి గణేష్, పొట్లపల్లి చిన్నస్వామి, పొట్లపల్లి సుభాష్, నర్సింహ్మా, యాదయ్య, యాదగిరి, విష్ణు, ఏర్పుల రాకేష్, దామోదర్, మురళి, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ రంగం భవిష్యత్తులో ప్రపంచ వ్యాప్తంగా కీలక పాత్ర

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఫార్మసీ రంగం భవిష్యత్తులో ప్రపంచ వ్యాప్తంగా కీలక పాత్ర పోషిస్తుందని యూనిటీ కళాశాల డైరెక్టర్ సోమచంద్రుడు తెలిపారు. బుధవారం రాయగిరిలోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో మొదటి సంవత్సరం బిఫార్మసీ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల డైరెక్టర్ సోమచంద్రుడు హాజరై మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే సేవా రంగంగా ఫార్మసీ నిలుస్తుంది అని అన్నారు. అలాగే కళాశాల డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా అడుగు పెట్టిన ఫార్మసీ విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా చదువు లో రాణించాలని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలకు తమ అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, హెచ్ఓడి రాజీవ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీత, ఇస్మాయిల్, పారిజాత, ప్రియాంక, అమర్నాథ్, నాగరాజు, అనిత, హైమద్, మహేష్, బాలరాజు, శ్వేత, కృష్ణ, రవీందర్ శ్రీలత, ఉమా, శైలజ, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## చదరంగం పోటీలో రాష్ట్రస్థాయికి ఎంపిక

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భాగంగా భువనగిరిలో స్కూల్ గేమ్స్ ఫడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 17 చెస్ ఛాంపియన్ పోటీలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బఖల్ వాడి నందు పదవ తరగతి చదువుతున్న శివ చరణ్ రాష్ట్రస్థాయి చాంపియన్స్‌కి ఉమ్మడి జిల్లా నుంచి ఎంపిక కావడం జరిగింది. పాఠశాల యందు జరిగిన కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి విద్యతో పాటు క్రీడల యందు ఆసక్తి కనబరచాల్సిన అవసరం ఉందని,ఈ మధ్యనే జాతీయ రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాల స్థాయిలో చదివిన వారు ప్రతిభను కనపరచడం జరుగుతుందని పేర్కొన్నారు. తదనంతరం గోల్డ్ మెడల్ తో విద్యార్థిని సత్కరించడం జరిగింది. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ నామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంగ సైదులు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత



**ప్రజాపక్షం/మునగాల:** నీట్ పరీక్షలో ఎంబిబిఎస్ సిద్దిపేటలోని సురభి మెడికల్ ప్రైవేట్ కళాశాలలో సీటు సాధించిన పేదింటి విద్యార్థిని లంజపల్లి సౌజన్య చదివేందుకు ఆర్థికంగా మారడంతో స్పందించిన నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి కోటయ్య కుమారుడు రవికిరణ్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యగం చేస్తూ వారు, మరో 15 మంది స్నేహితులతో కలిసి లక్ష రూపాయలను బుధవారం మునగాల మండల కేంద్రంలోని సౌజన్య నివాసంలో నందిగామ రామారావు కరుణ ద్వారా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ నా చదువుకు దాతలు ముందుకు వచ్చి నేను చదువుకునేందుకు వెసులుబాటు కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరుగు ఉదయ్, లంజపల్లి ముత్తయ్య, లంజపల్లి శ్రీను, నాగేశ్వరరావు, శివయ్య, సుమంత్, గుణశేఖర్, రాజు పాల్గొన్నారు.

## ఆగని బాల్య వివాహాలు

**ప్రజాపక్షం/చిట్యాలః** సమాజంలో సంస్కరణలు ఎన్ని వచ్చినా బాల్య వివాహాలు ఆగడం లేవని, వాటిని నిలువరించాల్సిన అవసరముందని ఐసిడిఎస్ సిడిపిఓ డి లావణ్యకుమారి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో బుధవారం రోజున పలు పాఠశాలల్లో బాల్య వివాహాలు, ఫోక్సో చట్టం, బాల కార్మిక వ్యవస్థ, మత్తు పదార్థాల వినియోగం తదితర అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతుండటం దురదృష్టకరమని, వాటిని అడ్డుకోవల్సిన అవసరముందన్నారు. అలాగే చిట్యాల మండలంలో మహిళల నిష్పత్తి పురుషుల కంటే తక్కువగా ఉందన్నారు. బాల్య వివాహాల కారణంగా అమ్మాయిలు శారీరకంగా, మానసికంగా కుంగిపోతారని అన్నారు. శిశు విక్రయాలు, బాల్య వివాహాలు జరిగితే వెంటనే పోలీసులకు, అంగన్‌వాడీ టీచర్లకు సమాచారం ఇవ్వాలని లావణ్యకుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆక్స్‌ఫర్డ్, సెయింట్ మేరి, కృష్ణవేణి, జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పెద్ది నరేందర్, గట్టు అలెగ్జాండర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుశీల, అంగన్‌వాడీ టీచర్లు దాడి అరుణ, అపర్ణ, బుజ్జమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.



## ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ రద్దు

**ప్రజాపక్షం/యాదాద్రి :** ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమం 13న రద్దు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. 13న గురువారం నిర్వహించే గ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమం ఉండదని, ప్రజలు, ఉద్యోగులు వారి యొక్క సమస్యల పై దరఖాస్తులను ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

## ఎటిఎం సదుపాయం

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పటణంలోనిహెడ్ పోస్ట్ ఆఫీస్ నందు ఏటిఎం సదుపాయం ఉన్నదని పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ బాణావత్ ప్రతాప్ నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక పోస్ట్ ఆఫీస్‌లో విలేకర్లతో మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ఖాతాదారులు,వివిధ బ్యాంకులా ఖాతాదారులు ఏటిఎంను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు.ఇతర బ్యాంకుల ఏటిఎం ఏ విధంగా ఉపయోగపడుతుందో పోస్ట్ ఆఫీస్ ఏటిఎం కూడా అదేవిదంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఏటిఎం కార్డును బట్టి రోజుకు రూ.20వేలు నుండి రూ.40వేలు వరకు డబ్బులు తీసుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోలని కోరారు.

## రాష్ట్రస్థాయి పుట్‌బాల్, అథ్లెటిక్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక




**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు తమ ప్రతిభను చాటుతూ రాష్ట్రస్థాయి పుట్ బాల్ పదవ తరగతి విద్యార్థిని డి.శిరీష, అథ్లెటిక్ రాష్ట్ర స్థాయి 200 మీటర్ల పరుగు పందెం కు నీళ్ల అమ్ములు పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి సాధించిన ఈ విజయం మా పాఠశాలకు ఎంతో గౌరవం కలిగిందని అన్నారు. తల్లిదండ్రులు శారీరక విద్య ఉపాధ్యాయుల కోసం ఇది సాధ్యమైందని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు కళావతికి, విద్యార్థులకు అభినందలు తెలిపారు.

## 'తెలామిన్'ను సద్వినియోగం

**ప్రజాపక్షం/ కోదాడ :** పశు సంరక్షణ కోసం రాష్ట్ర స్వపరిజ్ఞానంతో తయారు చేసిన తెలామిన్‌ను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా॥ డి.శ్రీనిసరావు అన్నారు. మంగళవారం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో తెలామిన్ లోగును ఆవిష్కరించి మాట్లాడారు. హైద్రాబాద్ శ్రీ పి.వి నరసింహారావు విశ్వవిద్యాలయం వారు పూర్తి తెలంగాణ రాష్ట్ర పరిజ్ఞానంతో తయారు చేసిన ఈ విశ్రమాన్ని తయారీ ధరకే అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ పి.పెంటయ్య పశువైద్యలు డా॥ భూక్యా మధు, సిరిపురపు సురేందర్, సిబ్బంది పాల్గొన్నారు.




## మద్యం దుకాణాలు తరలించాలని ఎంపి,ఎమ్మెల్యేలకు వినతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లిలోని మద్యం దుకాణాలను పట్టణానికి దూరంగా ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం పోచంపల్లి మండల వ్యాప్తంగా వివిధ కుల సంఘాలు, యువజన సంఘాలు, మహిళా సంఘాల నాయకులు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు వినతి పత్రాన్ని సమర్పించారు. పట్టణ కేంద్రంలో మద్యం దుకాణాలు నడపడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రం కావడమే కాక మహిళలకు, విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా మారుతున్నాయని విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని సౌకర్యాలకు తీవ్ర ఆటంకంగా ఏర్పడుతుందని ఆయనతో విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన ఎంపీ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు ఫోన్ చేసి ప్రజా అవసరాల మేరకు నడుచుకోవాలని వారితో మాట్లాడినట్టు సంఘం నాయకులు తెలిపారు. నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు సీత శ్రీరాములు, నేతాజీ సంఘం గౌరవ అధ్యక్షులు సారా బాలయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్, గౌడ సంఘం అధ్యక్షులు గునిగంటి మల్లేశం గౌడ్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్రా రెడ్డి, నేతాజీ యువజన సంఘం సహాయ కార్యదర్శి భారతి లవ కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుత్తి బాల శంకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గ్యార సందీప్, జింకల జయసూర్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## చేనేత కార్మికుల సమస్యల సాధనకు జరిగే ధర్నా



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 20న చేనేత కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. కరపత్రాలను చేనేతకార్మికులతో కలసి ఆవిష్కరించ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించ్చారు. రాష్ట్రంలో చేనేత కార్మికులకు రుణమాఫి ప్రకటించి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తుందని, నిధులు కూడ విడుదల చేసినట్లు ప్రకటన చేసిన ప్రభుత్వం, ఇప్పటికి అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు ముషం శ్రీనివాస్, వంగరి బుచ్చిరాములు, గుర్రం నర్సింహా, ఎలగందుల శ్రీనివాస్, సుల్తాన్ కృష్ణమూర్తి, సుల్తాన్ శ్రీనివాస్, గార్దస్ లింగయ్య, ఎలగందుల మహేష్, రచ్చ రమేష్, ఎలగందుల దేవదాస్ పాల్గొన్నారు.

## వెంకన్న ఎట్లున్నవ్... అంతా బాగేనా!

**ప్రజాపక్షం/ హాలియా:** వెంకన్న ఎట్లున్నవ్...అంతా బాగేనా...తెలంగాణ ఉద్యమంలో ఉన్న రోజులకి...గిప్పుడున్న రోజులకి తేడుందా ఏమన్నా... అంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డిని ఆప్యాయంగా పలకరించిన సంభాషణ ఇది. మలిదశ ఉద్యమంలో జరిగిన తెలంగాణ పోరాటంలో సాగర్ నియోజకవర్గంలో హాలియా కు చెందిన వర్ర వెంకటరెడ్డి కీలక వ్యక్తిగా పలువురికి సుపరిచితుడు. ఈ కోవలోనే నాటి ఉద్యమంలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో ఉద్యమ పరిచయాలు వర్ర వెంకటరెడ్డికి మంచి పేరును తెచ్చిపెట్టాయి. అలా ప్రముఖ నాయకులందరికీ తలలో నాలుకలా ఉన్న వర్ర వెంకటరెడ్డికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సభ్యులతో ఒక ప్రత్యేక అనుబంధాన్ని ఏర్పరచుకున్నాడు.ఆ చొరవతోనే వెంకటరెడ్డి నూతన గృహప్రవేశానికి కల్వకుంట్ల కవితను ఆహ్వానించారు. కానీ అప్పుడున్న బిజీ షెడ్యూల్ కారణంగా ఆమె సందర్భాన్ని బట్టి అటువైపు వచ్చినప్పుడు తప్పకుండా మీ ఇంటికి వస్తానని మాట ఇచ్చినట్లు వెంకటరెడ్డి తెలిపారు.ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి తిరుమలగిరి సాగర్ మండలంలోని నెల్లికల్ ఎత్తిపోతల పథకాన్ని పర్యవేక్షించేందుకు ఆమె వచ్చారు. దీంతో వర్ర వెంకటరెడ్డి కవితను కలిసి తన ఇంటికి రావలసిందిగా ఆహ్వానించడంతో ఆమె హాలియాలోని వర్రా వెంకట్ రెడ్డి నిర్మించిన నూతన గృహానికి వెళ్ళింది. కాసేపు నాటి ఉద్యమ ముచ్చట్లు ముచ్చటించుకొని సరదాగా నలుగురితో గడిపింది. అనంతరం తన ఇంటికి మొదటి సారి వచ్చిన కల్వకుంట్ల కవితకి తెలుగు సాంప్రదాయ ప్రకారం ఆడపడుచుకు చేయాల్సిన అన్ని మర్యాదలు చేసి ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. కల్వకుంట్ల కవిత హాలియాకు వచ్చిన విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారులు ఆమెను తిలకించేందుకు తరలివచ్చారు.



## పబ్లిక్ టాయిలెట్స్ అవసరమే

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల కేంద్రంతోపాటు గ్రామ గ్రామాన పబ్లిక్ టాయిలెట్స్ అవసరం అందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు తగుచొరవచూపాలని ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ లేక, అలాగే గ్రామాల్లో పబ్లిక్ టాయిలెట్స్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండకేంద్రంలో ప్రయానికులకు వలసకూలీలకు, అలాగే గ్రామాల్లో వలస కూలీలకు పబ్లిక్ టాయిలెట్స్ లేక ఊరి శివారులో మలవిసర్జన చేయడంతో దుర్గంధం వస్తూ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. గ్రామాల్లో పత్తి వరి కూలీలు రావడం వారిని తీసుకొచ్చిన వారు తాత్కాలిక గుడారాలు ఏర్పాటు చేసి టాయిలెట్స్ ఏర్పాటు చేయకపోవడంతో గ్రామాల్లో నలువైపులా కూలీలు బహిరంగ మలవిసర్జన చేయడంతో గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, తగు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## దీపక్ బరాడియాకు స్వాగతం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** పూణేకు చెందిన దీపక్ బరాడియా దేశ సేవలో భాగంగా 'మిషన్ భారత్' పేరిట కార్గిల్ నుండి కన్యాకుమారి వరకు మొత్తం 7500 కిలోమీటర్లు బైక్ పై ఒంటరిగా ప్రయాణం చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం భువనగిరికి చేరుకోవాడంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ భువనగిరి ఆధ్వర్యంలో ఆయనకు స్వాగతం పలికారు. ఈ స్ఫూర్తిదాయక యాత్రకు మద్దతుగా దీపక్ బరాడియాను అభినందించి, సంఘీభావం తెలిపారు. భారతదేశంలో సుమారు ఏడు లక్షల గ్రామాలు ఉన్నప్పటికీ, వీలైనన్ని గ్రామాలను సందర్శిస్తూ మన భారతీయ సంస్కృతి పునరుద్ధరించేందుకు, సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు ఆయన ఈ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రాజెక్ట్ భారత్ స్టేట్ హెడ్ చింత బాలయ్య, సభ్యులు రవి, గడ్డం శ్రీనివాస్, చెంద్రశేఖర్, హన్మంతరావు, ప్రభాకర్, రమేష్, పాండు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** వచ్చే రబీ సీజన్‌కు యూరియా కొరత లేదని 100 నుండి 120 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని యూరియా కొరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో స్టాక్‌ను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. దుకాణాల లైసెన్స్‌ను పరిశీలించారు. ఎరువుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. ఎరువులను పిఓఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని, రైతుల వివరాలు పూర్తిగా నమోదు చేయాలన్నారు. రైతులు ఆధార్ కార్డు తీసుకున్న తర్వాతే ఎరువులు విక్రయించాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని ఆయన దుకాణ యాజమానులకు స్పష్టం చేశారు. ఫెర్టిలైజర్ నిర్వాహకులు తప్పనిసరిగా రికార్డులు రాయాలని, రాయని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జిల్లా కేంద్రంలో మినీ రవీంద్రభారతిని నిర్మాణం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో కళాప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం మినీ రవీంద్ర భారతిని నిర్మాణం చేయాలని ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్పుల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో ప్రజానాట్యమండలి డివిజన్ మహాసభ జరిగింది. మహాసభకు హాజరైన ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం సాంస్కృతిక, జానపద కళాకారులకు నిలయమని పేర్కొన్నారు. మహాసభలో సూర్యాపేట పిఎన్ఎం డివిజన్ అధ్యక్షులుగా పిడమర్తి అశోక్, ప్రధాన కార్యదర్శిగా యాతాకుల ప్రవీణ్ లతోపాటు మరో 17 మందితో డివిజన్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి రాంబాబు, నందిపాటి సతీష్, బూర్గుల ప్రభాకర్, సిరపంగి సోమయ్య, బచ్చలకూర వెంకటేష్, సతీష్, ఐలమ్మ, జ్యోతి, కరుణ, లింగయ్య పాల్గొన్నారు.





## విద్యార్థులకు అభినందనలు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలలో గుండాల మండలం వెల్మజాల జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు బొడ్డుపల్లి వంశీరామ్, కారింగుల ధనుష్ రెడ్డి, సరాబోజు విజ్ఞానచారిలు ప్రతిభ కనబరిచి బహుమతులను పొందడం జరిగింది. బుధవారం ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందిన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బొడ్డుపల్లి రేణుక, పాఠశాల ప్రిన్సిపాల్ గౌసోద్దిన్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పదవ తరగతి విద్యార్థిని శివాని, తొమ్మిదవ తరగతి విద్యార్థిని సోని, ఎనిమిదవ తరగతి విద్యార్థిని శ్రీవింద్యలు ప్రతిభ కనబరిచి మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు ఆర్. నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినియర్ ఉపాధ్యాయుడు మల్లేల జనార్ధన్ రెడ్డి, కట్టేబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో మహిళల పాత్ర చాలా ముఖ్యం

**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం) :** సుపరిపాలనలో మహిళల పాత్ర చాలా ముఖ్యం అని హైదరాబాద్ బోస్కో సేవా కేంద్రం రీజనల్ కోఆర్డినేటర్ సోడా బత్తిన అంబేద్కర్ అన్నారు. పరిపాలన అభివృద్ధిలో మహిళల పాత్ర అనే అంశంపై గ్రామంలోని మహిళలకు, గ్రామ పెద్దలకు హైదరాబాద్ బోస్కో సేవా కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. బుధవారం మండలంలో మండల సమాఖ్య కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి రీజనల్ కోఆర్డినేటర్ సోడా బత్తిన అంబేద్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర ఎదుర్కొన్న సమస్యలను తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ పరిపాలన అభివృద్ధిలో మహిళలు కూడా పురుషులతో సమానంగా పరిపాలనలో గ్రామాన్ని అభివృద్ధి పరచాలన్నారు. ఈ కార్యక్రమాన్ని వి లీడ్ రెండు మండలాల ఇన్చార్జిలు నీడ్ ఎన్జీవో డైరెక్టర్ శ్రీశైలం, ఎస్ఈఎస్ సంస్థ సోమన్న సహాయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వి లీడ్ స్టేట్ కోఆర్డినేటర్ ఏ.శిరీష, నీడ్ ఎన్జీవో డైరెక్టర్ శ్రీశైలం, వి.సోమన్న, రాయిపల్లి, సర్వేపల్లి, తిమ్మాపురం, మహబూబ్ పేట, వంగపల్లి, చిన్న కందుకూరు, గ్రామాల యొక్క పురుషులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మత్స్య కార్మికులకు చేప పిల్లల పంపిణీ



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని మత్స్య కార్మిక సహకార సంఘాల వారికి బుధవారం రోజున సుమారు 11 లక్షల చేప పిల్లలను పంపిణీ చేశారు. మండలంలోని పెద్దకాపర్తి చెరువు దగ్గర జరిగిన కార్యక్రమంలో వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలోని చెరువులు పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాలువల ద్వారా నిండి పోయాయని, కాలువల నిర్మాణం చేయడం కారణంగా మత్స్య కార్మికులు అధిక లబ్ధి పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. చేప పిల్లల సంరక్షణను కార్మికులు చేపట్టి ఆర్థిక పుష్టిని పొందాలని ఆయన ఆకాంక్షించారు. కాలువల నిర్మాణం పూర్తి గావింప జేసిన శాసనసభ్యులు వేముల వీరేశం కు ఆయన ఈ సందర్భంగా కృతజతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ డివిజన్ ఫీల్డ్ అధికారిణి చింతారెడ్డి ప్రియాంక, అధికారులు రేణుక, అలీ, వివిధ గ్రామాల సంఘ చైర్మన్‌లు కావలి శ్రీనవాస్, ఉప్పరబోయిన స్వామి, బుంగపట్ల తిమ్మయ్య, నీలం లింగస్వామి, బోయ నర్సింహ్మా, అన్నెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు



**ప్రజాపక్షం/చండూరు:** అయిల్ ఫామ్ పంటలతో రైతులు అధిక లాభాలు పొందవచ్చునని మునుగోడు నియోజకవర్గ ఉద్వానశాఖ అధికారి రావుల విద్యా సాగర్ అన్నారు. బుధవారం మండలంలోని పుల్లెంల గ్రామంలో వ్యవసాయ ఉద్యాన శాఖ , పీఏసిఎస్ చండూరు ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంటసాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యానశాఖ అధికారి రావుల విద్యాసాగర్ మాజరై మాట్లాడుతూ అయిల్ ఫామ్ మొక్కలు ఒక్కసారి నాటితే పంట దిగుబడి 4వ సంవత్సరం నుండి ప్రారంభమై 35 ఏళ్ళ వరకు మంచి దిగుబడితో అధిక లాభాలు పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి చంద్రిక, పుల్లెంల క్లస్టర్ ఏఈఓ అనూష, పిఏసిఎస్ చండూరు సిఈఓ అమరేందర్ ,చండూరు పతంజలి అయిల్ ఫామ్ ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్ , హెచ్ఈఓ శ్రీను, రైతులు మనోహర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఇరిగి బుచ్చయ్య ,నర్సింహ్మా, నజీర్ ,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత పంటగా కూరగాయాల సాగు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఆయిల్ పామ్ పంట సాగుతో వరి కంటే అధిక లాభాలు పొందవచ్చని పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ రవినాయక్‌లు రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని పెండ్లీపాకుల రైతుల వేదికలో రైతులకు ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా హార్టికల్చర్ ఆఫీసర్ రవినాయక్ మాట్లాడుతూ ఎకరానికి 57 ఆయిల్ పామ్ మొక్కలను నాటుకొవచ్చన్నారు. ఆయిల్ పామ్ పంటలో అంతర్గత పంటగా కూరగాయాలు సాగు చేసుకోవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఓ జానకిరాములు, పిఏసిఎస్ సిఈవో పల్లా తిరుపతిరెడ్డి, పతాంజలి ప్రతినిధి వంశీ, ఏఈవోలు మల్లేష్, సురేష్, మాధురి, డైరెక్టర్లు అమర్ సింగ్, రాజు, శ్రీను, రైతులు పాల్గొన్నారు.

# ఫార్మసీ విద్యతో అపారమైన అవకాశాలు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఫార్మసీ విద్యతో విద్యార్థులకు అపారమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం బీఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఫార్మా రంగం ప్రాధాన్యత మరింత పెరిగిందని, ఫార్మసీ విద్య అభ్యసించిన వారికి అవకాశాలకు ఢోకా లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి ఘనంగా అభిషేకం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప గురుస్వామి చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాములు అయ్యప్పస్వామి విగ్రహానికి ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పురోహితులు డేరం జయప్రకాష్‌శర్మ, డేరం ధృత్విక్ శర్మ పాల్గొన్నారు.



## సాగు న్యాయయాత్ర

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** సాగు న్యాయ యాత్రలో భాగంగా బుధవారం అడ్డగూడూరు మండలంలోని రైతు వేదిక వద్ద, రైతులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు శ్రీ భూమి సునీల్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలను చుట్టాలు చేయడం అనే లక్ష్యంతో నిర్వహించారు. ఈ సమావేశంలో భూమి సునీల్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు మహేష్ (రైతు కమిషన్ అధికారి),లీఫ్స్ సంస్థ ప్రతినిధులు, న్యాయవాదులు జీవన్, అభిలాష్, మల్లేశ్, ప్రవీణ్, ఇరుగు రవి, సందీపులు రైతులతో భూమి సమస్యలు, విత్తనం, సాగునీటి సమస్యలు, పంట రుణాలు, పంటల బీమా, మార్కెట్ సంబంధిత సమస్యలు ఈ 6 కీలక అంశాలపై చర్చించారు. వాటిపై ఉన్న చట్టపరమైన వివరాలను సూటిగా, స్పష్టంగా అందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం వ్యవసాయ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు తహశీల్దార్ శేషగిరిరావు, సీనియర్ అసిస్టెంట్ నగేష్, మండల వ్యవసాయ అధికారి ఏఓ, ఏఈఓలు దయాకర్, నవనీత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### వ్యవసాయ చట్టాలు రైతులకు చుట్టాలు కావాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** వ్యవసాయ చట్టాలు రైతులకు చుట్టాలు కావాలని తెలంగాణ వ్యవసాయ రైతు కమిషన్ సభ్యులు భూమి సునీల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సాగు న్యాయ యాత్ర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారీ వ్యవస్థ పూర్తిగా నిర్మూలించినప్పుడే నిజమైన సాగు న్యాయం సాధ్యమవుతుందని వారన్నారు. రైతు కమిషన్ అధికారి మహేష్, లీప్ సంస్థ న్యాయవాదులు జీవన్, అభిలాష్, మల్లేష్, ప్రవీణ్, రవి, సందీప్, మండల రెవెన్యూ అధికారి మల్లికార్జునరావు, పాల్గొన్నారు.

## ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఓరుగంటి నాగేశ్వరరావు

### కార్యదర్శిగా అత్తి వెంకటేశ్వర్లు ఎన్నిక




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ఎస్‌టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం కొండాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఓరుగంటి నాగేశ్వరరావు, ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా హుజూర్‌నగర్ మండల బూరుగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అత్తి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పెండింగ్ బిల్లులు, డిఏలు, పిఆర్‌సి అమలు, సిపిఎస్ రద్దు, రిటైర్డ్ ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. వీరి ఎన్నిక పట్ల సూర్యాపేట జిల్లా ఎస్‌టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బంధం వెంకటేశ్వర్లు, పాలూరి అంజయ్య, కెవి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాస్, అంజన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నరసింహారావులు హర్షం వ్యక్తం చేశారు.

## ఫలితాల మెరుగుకు కృషి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కళాశాలల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఫలితాల మెరుగుకు కృషి చేయాలని డిఐఈవో దస్రునాయక్ అన్నారు. బుధవారం ఆయన కొండమల్లేపల్లి, దేవరకొండ లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలను తనిఖీ చేశారు. స్థానిక శ్రీక్రాంతి జూనియర్ కళాశాలలో ఆయన మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలని అన్నారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సతీష్, శ్రీక్రాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుండిగళ్ళ అశోక్, ఏవో ఎర్రమాద గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.



## శిథిలావస్థ బ్రిడ్జిని పరిశీలన

**ప్రజాపక్షం/ కోదాడ :** పట్టణ పరిధి అనంతగిరి రోడ్డులో లింగమంతుల గట్టు సమీపంలోని లక్ష్మీ పురం వాగు బ్రిడ్జిని మంగళవారం కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు ఫోను చేసి నిర్మాణంకు ఎస్టీమేషన్ తయారు చేయించి, కోటి 80 లక్షల నిధులు మంజూరుకు సంబంధిత పంచాయితీరాజ్ మంత్రికి సిఫార్స్ చేశారు. కాలనీవాసులు ఎమ్మెల్యేకి ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రమాదేవి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, ముస్తాఫా, మాతంగి బసవయ్య, కాలనీ వాసులు వెంట ఉన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు తేజ విద్యార్థులు ఎంపిక




**ప్రజాపక్షం/ కోదాడ :** రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు కోదాడ పట్టణ శివారు కోమరబండ సమీపంలోని తేజ విద్యాలయ విద్యార్థులు ఎంపికైన్నట్లు ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి మంగళవారం తెలిపారు. యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో సోమవారం ఎస్.జీ.ఎఫ్ వారి అధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 బాలికల విభాగంలో తేజ విద్యాలయ చెందిన భూక్యా యోగిత(6వ తరగతి) ప్రథమ స్థానం, ద్వితియ స్థానం ఓరుగంటి అనంతలక్ష్మి లు సాధించారు. వీరి త్వరలో హైద్రాబాద్ నగరంలో నిర్వహించు రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి నల్లగొండ జట్టు తరపున పాల్గొంటారు. విజేతలను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## దాతల సహకారం అభినందనీయం



**ప్రజాపక్షం/ కోదాడ :** మాలధారుల నిత్యాన్నదానానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని కోదాడ పట్టణ శ్రీఅయ్యప్పస్వామి దేవాలయ కమీటి ప్రదాన కార్యదర్శి చల్లా రామూర్తి అన్నారు. మంగళారం పట్టణానికి చెదిన అర్వపల్లి రంగారావు, భద్రమ్మల జ్ఞాపకార్థం కుమారుడు మణినాగేందర్,ధర్మపత్ని శ్రీదేవిలు మాలధారుల అన్నదానానికి రూ॥ 18,116లు అందించారు. వారిని ఆలయ కమీటి వారు శాలువతో సన్మానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమీటి డైరెక్టర్లు, గురుస్వాములు, మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

## అమరజీవి కామ్రేడ్ గోద యాదగిరి 26వ వర్ధంతి సభ



**ప్రజాపక్షం/యాదాద్రి :** స్వాతంత్ర్య సమరయోదులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాయకులు అమరజీవి కామ్రేడ్ గోద యాదగిరి 26వ వర్ధంతి సభను గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని కొత్త గుండ్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు హాజరవుతున్నారు. యాదగిరిగుట్ట మున్సిపల్ సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి సంబందించిన ఏర్పాట్లు పూర్తి చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఈ ప్రాంత ఉద్యమ నిర్మాత కామ్రేడ్ గోద యాదగిరి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, కమళాదేవి దంపతుల నాయకత్వంలో ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణమునకు కృషి చేశారు. యాదగిరిగుట్ట పట్టణ అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకం. నిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచేశారు. యాదగిరి గుట్ట పట్టణంలో ప్రస్తుత మున్సిపాలిటి, బస్టాండ్, తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల ఏర్పాటులో ఆయన పాత్ర ముఖ్యమైనది. ఇప్పుడున్న బిసి కాలనీలో ఇండ్లులేని నిరుపేదల కోసం పోరాటం చేసి 350 మందికి ప్లాట్లు పంపిణీ చేయించారు. పాత గుట్టరోడ్డులో పట్టా భూమిని భూమి లేనివారికి 13 గుంటల చొప్పున ఇప్పించారు. గీత కార్మికునిగా బొమ్మగాని ధర్మబిక్షం నాయకత్వంలో గీత కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు. యాదగిరిగుట్ట గ్రామపంచాయతి గౌరవ సభ్యులుగా వారు అనేక సంవత్సరాలు సేవలు అందించారు. యాదగిరిగుట్ట మండలం, ఆలేరు నియోజకవర్గంలో కుటుంబ సమస్యలను, మహిళల సమస్యలను పరిష్కరించి ప్రతి ఇంటి కుటుంబ సభ్యుడు అయ్యారు. గోదా యాదగిరి వర్ధంతి సభను రాజకీయాలకతీతంగా విజయవంతం చేయాలని మున్సిపల్ శాఖ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.

## డిటీఎఫ్ మండల కమిటి ఎన్నిక





**ప్రజాపక్షం/మోతె :** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ బుధవారం మండల కేంద్రం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని పెండింగ్ డిఏలను మంజూరు చేయాలన్నారు. అలాగే ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులుగా ఆర్ నాగయ్య, ఉపాధ్యక్షులుగా అనంతుల వెంకన్న, చకిలం కవిత, ప్రధాన కార్యదర్శిగా పి వీరాంజనేయులు, కార్యదర్శిగా రాంబాబు, ఎం జానయ్య, బి శ్రీనివాసచారి, జిల్లా కౌన్సిలర్స్‌గా చెరుకు సింహాద్రి, వనజ, నాయకపు పరమేష్, ఆడిట్ కమిటి కన్వీనర్‌గా గురిజాల రమేష్, సభ్యులుగా సిహెచ్ రాజేశ్వరి, క్రాంతి కుమార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కొచ్చర్ల వేణు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద భాస్కర్ పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా సింహాద్రి పరిశీలకులుగా పబ్బతి వెంకటేశ్వర్లు వ్యవహరించారు.

## రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో బహుమతి



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం కామేపల్లి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముంత రాకేష్‌కు తెలంగాణ సారస్వత పరిషత్, హైదరాబాద్ వారు నిర్వహించిన రాష్ట్రస్ధాయి చిత్రలేఖన పోటీల్లో ద్వితియ బహుమతి లభించింది. పర్యావరణం అంశంపై చిత్రాన్ని గీసినందుకు ఈ బహుమతి లభించగా బాలల దినోత్సవానని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం బాల, బాలికలకు సృజనాత్మక రంగాల్లో పోటీలు నిర్వహించడం ఆనవాయితీ. ఈసంవత్సరం చిత్రలేఖన పోటీల్లో పాఠశాలకు రాష్ట్ర స్థాయి బహుమతి లభించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పగిడిపాటి నర్సింహా, మండల విద్యాదికారి గోప్యనాయక్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు రాకేష్‌ను అభినందించారు. ఈనెల 23న జరిగే కార్యక్రమంలో రాకేష్ నగదు తో పాటు జ్ఞాపికను అందుకోనున్నారు.

## విద్యుత్ అంతరాయం

**ప్రజాపక్షం/అర్వపల్లి :** విద్యుత్ అంతరాయంకు ప్రజలు సహకరించాలని విద్యుత్ జె శ్రీకాంత్ ఒక ప్రకటన తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తీసివేసినందుకు గాను విద్యుత్ అంత రాయం ఉంటుందన్నారు. కావున మం డల ప్రజలు సహకరించాలన్నారు. అర్వ పల్లి పరిధిలోని అర్వపల్లి అడివెముల సబ్ స్టేషన్ పరిధిలో అడివెంల వద్ద కోడూ రు సబ్‌స్టేషన్ పరిధిలోని కోడూరు గ్రామాల విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

## కొనుగోలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు నిర్వహించాలని మండల తహశీల్దార్ బి శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని లోయపల్లి, సూర్యానాయక్‌తండ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఆర్ఐ జలంధర్, రైతులు, ధాన్యం కొనుగోలు నిర్వాహకులు పాల్గొన్నారు.






## 17న సదర్ సమ్మేళనం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 17న నల్లగొండ జిల్లా నాగార్జున కళాశాలలో జరగనున్న యాదవ సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సమ్మేళనం నిర్వాహకులు యాదవ బలగం జిల్లా అధ్యక్షుడు మేకల యాదన్నయాదవ్, కార్య నిర్వాహకులు బొంగరి శివకుమార్‌యాదవ్‌లు కోరారు. బుధవారం స్థానిక బీసీ భవన్‌లో సదర్ సమ్మేళనం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో యాదవ దశరద్‌నాయక్, డాక్టర్ రాజు, చిర్ర మల్లయ్య, జవ్వాజి సత్యనారాయణ, చిరంజీవి, ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్, చిమట శ్రీనివాస్‌యాదవ్, కొండా రాంబాబు, క్రాంతి, దారం మల్లేష్, భిక్షం, లింగరాజు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డెస్కులు బహుకరణ

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని రామంతాపూర్ హైస్కూల్ విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన తూం కమలమ్మ పర్వత్‌రెడ్డిల జ్ఞాపకార్థం వారి మనవడు తూం ప్రశాంత్‌రెడ్డి (యూఎస్‌ఏ) విద్యార్థులకు రూ. 50వేల విలువ చేసే ఫర్నిచర్ డెస్కులను బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన లయన్స్‌క్లబ్ సమావేశంలో అందజేశారు. ఈకార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు 10వ తరగతిలో సత్తా చాటి గ్రామానికి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని బుచ్చిరెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈసందర్భంగా గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులకు ఫర్నిచర్ అందజేయడం పట్ల ప్రశాంత్ రెడ్డిని గ్రామస్థులు, ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి



**ప్రజాపక్షం/చండూరు:** మండల పరిధిలోని బంగారిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు బెబి బచావో బేబి పడావో తో పాటు బాల్య వివాహలు అరికట్టడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ మాట్లాడుతూ బెబి బచావో బేబి పడావోపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ చిన్న వయస్సులో వివాహాలు జరుగడం వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. చిన్న పిల్లల విక్రయాలు ,మూడ నమ్మకాలు పై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పివి మేరి, ఆశ్రిత ఎన్జీవో ధనమ్మ, అంగన్వాడీ టీచర్లు మేడిపల్లి భాగ్యమ్మ, సుంకరి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 10వేల ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/డిండి;** దేవరకొండ పట్టణంలో మానవత్వాన్ని చాటి చెప్పిన స్ఫూర్తిదాయక ఘటన వెలుగుచూసింది. దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన అనిత అనే గృహిణి ఇటీవల కాలేయ క్యాన్సర్‌తో చనిపోయింది. తన కూతురు చిన్నారి భవిష్యత్తు అనిశ్చితిలో నిలిచిపోయిన విషయం స్థానికంగా దిగ్భ్రాంతిని కలిగించింది. తల్లిని కొల్పొయి ఆధారం లేక నిలిచిన ఆ పాప పరిస్థితి గురించి తెలుసుకున్న ప్రముఖ వైద్యుడు, సంజీవని హాస్పిటల్ అధినేత డా. కృష్ణ ఆ పాపకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. వైద్య వృత్తిని సామాజిక బాధ్యతగా భావించిన సంజీవని హాస్పిటల్ తరుపున రూ. 10వేల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో పాపకు అందించి మానవత్వ దృక్పదాన్ని చాటారు.





## మంత్రి పొంగులేటికి స్వాగతం

**ప్రజాపక్షం/మోతె :** రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండల పరిధిలోని సింగరేణి పల్లె టోల్ ప్లాజా వద్ద హెలిప్యాడ్ సమీపంలో సూర్యాపేట ఇంచార్జి ఆర్‌డిఓ కృష్ణయ్య, మోతె తహశీల్దార్ యం వెంకన్నలు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## సేవాశ్రమంలో అన్నదానం



**ప్రజాపక్షం/ కోదాడ :**పట్టణ పరిధి అశోక్‌నగర్‌లోని శనగల రాథాకృష్ణ మానసిక వికలాంగుల సేవాశ్రమ విద్యార్థులకు మంగళవారం ప్రియాంక ఎడ్యుకేషన్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ భట్టు శ్రీనివాస్ కుమార్తె భట్టు ప్రియాంక పుట్టినరోజు సందర్బంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ తమ సొసైటీ సమాజసేవలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భట్టు లీలాభాయ్, కేవల్‌పంత్, భద్రిపంత్, సిరి పద్మ, దుంగ్రోత్ లాలు పాల్గొన్నారు.

## ఏషోబ్‌కు పరామర్శ

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం గోనకోల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఏషోబ్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రగ్మ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండడంతో బుధవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ రవీంద్రకుమార్ ఏషోబ్‌ను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** పట్టణంలో లో రోడ్ వైడనింగ్ వర్క్ లో భాగంగా రోడ్డు కి ఇరువైపులా ట్రాన్స్ఫార్మర్స్, కరెంటు వైర్స్ షిఫ్టింగ్ చేయడానికి నార్కెట్పల్లి టౌన్‌లో పవర్ సప్లై నిలిపి వేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ చంద్రశేఖర రావు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించగలరని కోరారు.

## మహిళ రక్షణే షీటీం లక్ష్యం

**ప్రజాపక్షం/ కోదాడ :**మహిళల రక్షణే లక్ష్యంగా షీ టీం పనిచేస్తుందని షీ టీం ఎస్సై మల్లేష్ అన్నారు. మంగళవారం కోదాడ ఎస్‌ఆర్‌ఎం సంకల్ప పాఠశాలలో టీ సేఫ్ అనే అంశంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పరిసర ప్రాంతంలో, గ్రామాలలో మహిళలపై వేదింపులకు గురైె సమయంలో 8712686056 నెంబర్‌కు సమాచారం అందించి సహకరించాలని సూచించారు. ఎవ్వరైన సైబర్ నేరాలకు గురైన సమయంలో 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంఓ ప్రిన్సిపాల్ అభినందన్, షీ టీం హెడ్ కానిస్టేబుల్ కవిత, సాయిజ్యోతి, నాగేంద్ర బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి శుభ్రత,నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు.నల్లగొండ పట్టణ పరిధిలోని చర్లపల్లి బైపాస్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన వింటేజ్ హోటల్లు బుధవారం మంత్రివెంకటరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో మంచి సదుపాయాలతో జిల్లా స్థాయిలో ఉండే మెరుగైన సదుపాయాలతో హోటల్ వింటే ప్రారంభించడం సంతోషకరం అని హోటల్ నిర్వాహకులు ఫాజిల్,ఆదిల్ బృందాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.హోటల్ ఏర్పాటు చేయడమే కాదు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి శుభ్రత, నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు.హోటల్ ప్రాంగణం ముందుగాల చార్మినార్ నమూనా ఎంతగానో ఆకట్టుకుంటుందని అదేవిధంగా ఈ హోటల్లో ఫ్యామిలీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి మంచి రూములు పార్టీ చేసుకోవడం కోసం ఏర్పాటు చేయడం మంచి అభిప్రాయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,మాజీ జెడ్‌పిటిసి వంగూరి లక్ష్మయ్య,డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఇబ్రహీం, సమద్ పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న ఐదుగురి అరెస్టు

### మాదకద్రవ్య రహిత జిల్లాకు కృషి
### డిఎస్‌పి శివరాం రెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గంజాయి సేవిస్తూ వేరువేరు ప్రదేశాలలో పట్టుబడిన ఐదుగురు వ్యక్తులపై కేసులు, రీహాబిలిటేషన్‌కు తరలించినట్లుడిఎస్‌పి శివరాం రెడ్డి తెలిపారు.వన్ టౌన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న వారిని పట్టుబడి చేసి వారి తల్లి తండ్రుల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లాని మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చి దిద్దాలనే లక్ష్యం తో పని చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో వన్ టౌన్ సీఐ రాజ శేఖర్ రెడ్డి రెండు బృందాలుగా ఎస్‌ఐలు సైదులు, సతీష్ నిఘా పెట్టి వేరు వేరు ప్రదేశాలలో గంజాయి సేవిస్తున్న వారిని పట్టుబడి చేసి కోర్టుకు పంపడం జరిగిందన్నారు. కోర్టుకు తమను తాము మార్చుకోవడానికి ఒక అవకాశం ఇవ్వాలని కోరుతూ,తల్లితండ్రులు అభ్యర్థించడం తో గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు వారిని డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ కి పంపడం జరిగిందని తెలిపారు.మీ పరిసర ప్రాంతాలలో ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం తెలిసిన, గతంలో గంజాయి కేసుల్లో ఉండి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తూ కాలనీలో న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్న వ్యక్తుల గురించి సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇస్తే వారిని పట్టుబడి చేసి గంజాయి టెస్ట్ కిట్ ద్వారా పరీక్షలు చేసి, న్యాయ స్థానం ఆదేశాల ప్రకారం వారిని రీహాబిలిటేషన్ సెంటర్ కి పంపడం జరుగుతుందని తద్వారా వారిలో మార్పు తీసుకొచ్చేందుకు అవకాశం ఉంటుంది అని, అలాగే వారు మారడం వలన, వారికి, వారి తల్లి తండ్రులకు, సమాజానికి మంచి జరుగుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కిశోర బాలికలకు అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల బాలికలకు కస్తూర్బా గాంధీ పాఠశాల కిషోర్ బాలికలకు ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో అనుముల ప్రాజెక్టు సిడిపిఓ శాంతి,ఎసిడిపఓ సువర్ణ కిషోర్ బాలికలకు బుధవారం అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిషోర్ బాలికలకు హైజిన్ హ్యాండ్ వాష్ పరిశుభ్రత,రక్తహీనత,బాల్యవివాహాలు చేసుకుంటే వచ్చే అనర్థాల గురించి చిన్నతనంలో పెళ్లి చేసుకుంటే శరీర మానసిక ఎదుగుదల ఉండదన్నారు. ఎవరికైనా పెళ్లి జరుగుతుంటే 1098 ఫోన్ చేసి సమాచారం చెప్పాలని సూచించారు. భృణ హత్యలు లింగ వివక్షత ఉండకూడదని ఇలాంటి సామాజిక సమస్యలు జరిగితే కఠినమైన శిక్షలు తప్పవని అన్నారు, శిశు విక్రయాలు అక్రమ రవాణా ఇలాంటి సమస్యలు ముఖ్యంగా బాల్యవివాహాలు జరిగితే సహకరించిన అందరూ శిక్షార్హులవుతారు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ యాదమ్మ, విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ ,కేజీవీబి టీచర్స్, ఎస్ఓ కవిత పాల్గొన్నారు.

# చెర్వుగట్టులో మనగుడి స్వచ్ఛత పరిశుభ్రత

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మండలం పరిధిలోని చెరువుగట్టు శ్రీ పార్వతీజడలరామలింగేశ్వర స్వామి దేవాలయంలో పరిశుభ్రత కు ప్రథమ ప్రాముఖ్యతను ఇస్తూ మనగుడి స్వచ్చత పరిశుభ్రత అనే కార్యక్రమాన్ని ఇటీవల దేవస్థానం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన కార్యనిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు నూతనంగా ప్రారంభించారు.బుధవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా దేవాలయంలోని మూడుగుండ్ల వద్ద గల పేరుకుపోయిన వ్యర్థములను, పార్కింగ్ వద్దగల వ్యర్థములను తొలగించడం, కోనేరు శుభ్రపర్చడం, కార్యనిర్వహణాధికారి కార్యాలయం చుట్టుప్రక్కల పిచ్చిమొక్కలు తీసివేయడం, చెత్తను తొలగించారు.ఈ కార్యక్రమంను వారంలో ప్రతి గురువారం దేవస్థాన సిబ్బంది అందరూ కలిసి దేవస్థాన పరిసరాలలోని చెత్త వ్యర్థాలను తీసివేయడం,పిచ్చిమొక్కలు తీసివేయడం,కోనేరు పరిసరాలను శుభ్రపర్చడం,పార్కింగ్ ప్రదేశాన్ని శుభ్రపర్చడం మొదలగు దేవాలయ పరిసరాలను శుభ్రపర్చాలని సిబ్బంది కి సూచించారు.తదుపరి మన గుడిస్వచ్ఛ పరిశుభ్రత కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సీనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి కి బాధ్యతలు అప్పగించారు.





## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని యరగండ్లపల్లి గ్రామనికి చెందిన రెవెల్లి శ్రీను తండ్రి రాములుకు నరాల బలహీనత న్యూరాలజీ మైలో న్యూరోపతి సార్సిఓ డైసిష్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఇట్టి విషయం వ్యక్తిని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2.50లక్షలు ఎల్‌ఓసి మంజూరు అయినటువంటి ఎల్‌ఓసి పత్రని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులందరితో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కాకులవరం అశోక్ రెడ్డి,కుక్కడపు పెద్ద రాములు గౌడ్, మాల్ మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్,ఎండి ఇబ్రహీం,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా అనఘాష్టమి వ్రతం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలోని సాయిబాబా దేవాలయంలో బుధవారం అనఘాష్టమి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానార్చకులు విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ కార్తీక బహుళ అష్టమి విష్ణుమూర్తికి చాలా విశేషమైందని ఈ మాసంలో అనఘాదేవి సమేత అనఘాస్వామి వారి అనఘాష్టమి వ్రతం చాలా శుభప్రదమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ కర్నాటి రవికుమార్ దంపతులు, పోతుగంటి మల్లికార్జున, మన్నెం సదాశివరెడ్డి, ఆలయ అర్చకులు వలివేటి గంగాధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ రాష్ డ్రైవింగ్‌పై దృష్టి

**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీ పరిధిలో మైనర్ రాష్ డ్రైవింగ్ లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.గత కొన్ని రోజులుగా మైనర్ రాష్ డ్రైవింగ్‌లపై ప్రజాపక్షంతో పాటు ఇతర వార్త పత్రికలలో వస్తున్న కథనాలకు స్పందించిన నాగార్జునసాగర్ టౌన్ ఎస్‌ఐ ముత్తయ్య బుధవారం మఫ్టీలో తన సిబ్బందితో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల, బస్టాండ్ తదితర ప్రాంతాల వద్ద లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు, మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమానులకు, తల్లిదండ్రుల పై కేసులు బుక్ చేస్తామని తెలిపారు.

